


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25 మార్చి 2025 11 పేజీలు

# బంతి బంతికి బెట్టింగ్...

# కొంపలు కూల్చుతున్న క్రికెట్ మోజు

**సూర్య మెట్‌పల్లి**

- గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించిన బెట్టింగ్
- ఏజెంట్ల ద్వారా పందేలు కాయిస్తున్న బుకీలు
- బెట్టింగ్ మత్తులో యువత చిత్తు
- లక్షల్లో సాగుతున్న బెట్టింగులు

ఐపీఎల్-2025 సీజన్ ప్రారంభమైంది. మొత్తం 74 మ్యాచ్‌లు, 60 రోజులు.. సందడే.. సందడి.. ఇలా మ్యాచ్ ప్రారంభమైందో లేదో అప్పుడే బుకీలు తెరపైకి వచ్చారు. బెట్టింగులు పెద్దఎత్తున సాగుతున్నాయి. ఆన్ లైన్ బెట్టింగ్ యాపులు యువత కొంపముంచుతున్నాయి. దేశవ్యాప్తంగా మార్చి 22 నుంచి ఇండియన్ ప్రీమియం లీగ్ (ఐపీఎల్) ప్రారంభమైంది. దీంతో బుకీలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు,మేజర్ పంచాయితీల వైపు చూపు మొదలుపెట్టారు. బుకీలు నగరాలు, పట్టణాల్లో ఉండి గ్రామీణ ప్రాంతాల్లో ఏజెంట్ల ద్వారా పందాలు కాయిస్తూ కొంపలు ముంచుతున్నారు.

2లో..

## తెలంగాణలో పెట్టుబడులు

# పెట్టేలా ప్రోత్సహించండి

**- యూఎస్-ఇండియానా ప్రతినిధులను కోరిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్–ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు (మిగతా 2లో)



## ధరణి దరఖాస్తుల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు. ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని (మిగతా 2లో)

# రోడ్డు ఇలా అయితే ఎలా!

**సూర్య చందుర్తి**

- రాకపోకలకు ఇబ్బందిగా మారిన ఎనుగల్ -బండపల్లి రోడ్డు
- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

2లో..



# బంతి బంతికీ బెట్టింగ్.. కొంపలు కూల్చుతున్న క్రికెట్ మోజు

సూర్య మెట్‌పల్లి:-

**ఎలా నిర్వహిస్తారంటే....**

మెయిన్ బుకీలు మూడో కంటికి కనపడకుండా నగరాల్లో ఉంటారు. వీళ్ళు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తమ ఏజెంట్లను నియమించుకుంటారు. ఈ ఏజెంట్లు బెట్టింగ్ కాసే వారిని గుర్తించి ఓ గ్రూపు తయారు చేస్తారు. ఇలా ప్రతి ఊరిలో నలుగురైదుగురు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు ఉంటారు. వీళ్ళు బెట్టింగ్ కట్టేవారిని గుర్తించి వారితో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేస్తున్నారు. మ్యాచ్ ఎవరు గెలుస్తారనే దగ్గర్నుంచి ప్రతి బంతికి పందెం కాస్తుంటారు. ఏ బాల్ కి ఎన్ని పరుగులు వస్తాయో, అవుటనో, వైడనో, నోబాల్ అనో ఇలా రకరకాలుగా బంతిబంతికీ పందెం ఉంటుంది. ఆ వివరాలను ప్రధాన బుకీ ఏజెంట్లకు పంపిస్తారు. వాళ్లు తమ వాట్సాప్ గ్రూపుల్లోకి పంపిస్తారు. ఏ బాల్ కి ఎంత బెట్టింగో చెబుతుంటారు. ప్రధాన బుకీలు ఏజెంట్లకు భారీ కమీషన్లు ఇస్తున్నారు. మరికొందరు నేరుగా కొన్ని కంపెనీలు నిర్వహించే బెట్టింగ్ యాప్‌లలో పందేలు కాస్తున్నారు. వీళ్లు ఎక్కడైనా భేటీ కావాలనుకున్నా ముందస్తు సమాచారంతో కలుస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పుడిదో వ్యసనం అయింది. పోలీసులు ఎక్కడైనా పసిగడితే ఏమీ తెలియనట్టుగా పారిపోతుంటారు. ఇలా బెట్టింగుల మోజులో పడి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వారి సంఖ్య గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బాగా ఎక్కువైందని, కొందరైతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారు. మరికొన్ని గ్రామాలలో ఏజెంట్లే అప్పులు ఇచ్చే వాళ్లను కూడా చూపిస్తుంటారు. వాళ్ల ఈ జూదగాళ్లకు డబ్బులు వడ్డీకి ఇస్తుంటారు. అప్పు తీర్చలేని వాళ్ల ఇళ్ల వద్దకు వెళ్లి గొడవ చేస్తుంటారు. ఎక్కడ పరువు పోతుందోనని తల్లిదండ్రులు ఆస్తులు అమ్మి అప్పులు తీరుస్తున్న సంఘటనలూ అనేకం ఉన్నాయి. గతంలో పట్టణాలకు మాత్రమే పరిమితమైన క్రికెట్ బెట్టింగ్ కొన్నాళ్లుగా గ్రామీణ ప్రాంతాలకూ వ్యాపించింది. కొంత మంది బుకీలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచే ఈ బెట్టింగ్ వ్యవహారాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**దారితప్పుతున్న యువత!**

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిలో ఎక్కువగా యువత ఉన్నట్లు సమాచారం. ఎక్కువగా బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలుస్తోంది. కొంత మంది బెట్టింగ్‌లకు పాల్పడే వారు బంగారు ఆభరణాలను సైతం తాకట్టు పెడుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా బెట్టింగ్‌తో ఎంతో మంది ఆర్థికంగా చితికిపోతున్నారు. అంతేగాక మ్యాచ్‌ల సమయంలో వారి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. గతంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లలో ఇలా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిని ఎవ్వరూ పట్టించుకోలేదు. బెట్టింగ్ రాజులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రభుత్వం ప్రణాళికాబద్ధం గా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామ న్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలం గాణలో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు హబ్‌గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుంద న్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయ న్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి, నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నా మన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానంలో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేయ్రా, ఇండియానా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరం

**- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కేటీఆర్ హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం బాదకరం బాధాకరమని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం ఓదార్పు సమావేశంగా ఉంది. కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావు... రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒక వర్గం ఓట్ల కోసం... మద్దతు కోసం యావత్తు హిందు సమాజాన్ని కించ పరచడం శోచనీయం. హిందువుల మనోబాలను కించ పరుస్తే.. హిందు సమాజం అంతా ఏకమౌతుంది అని హెచ్చరించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు అభివృద్ధి అంటే తెలియదని విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉంది. అదే సందర్భంలో గంగుల కమలాకర్ గుడి నిర్మాణం చేశారని గొప్పలు చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో చాలా అభివృద్ధి పనులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా ఎలా వచ్చిందనే విషయం పురపాలక శాఖ మంత్రిగా పని చేసిన మీకు తెలియక పోవడం మూర? త్వం అని అన్నారు.కరీంనగర్ నగర ప్రజలు చూస్తున్నారు... 200 కోట్ల పనులని చేసి... ఎలా ప్రజాధనం దండుకున్నారో త్వరలోనే కరీంనగర్ ప్రజలకు విన్నవించ బోతున్నాం అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ని, మా నాయకులను చులకన చేసి మాట్లాడం మానుకోవాలి. ఎన్ని సార్లు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే... ప్రజలంతా ఒక్కటయ్యే పరిస్థితి వస్తుంది మీరు గమనించుకోవాలి. అంతా గమనిస్తున్న ప్రజలు సమయం సందర్భం వచ్చినప్పుడు సరైన బుద్ధి చెబుతారు అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలంబాట

సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి

తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో డిఈ టెక్నికల్ కరీంనగర్ ఉపేందర్,ఏడిఈ నుస్తులపూర్ నరేందర్ రైతులను కలిసి పొలం బాట కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా వారి పోలం దగ్గర జరుగు విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.వారి సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది మోటార్ల వద్ద కెపాసిటర్లు వాడడం వలన వచ్చు ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. రైతులు అందరు కెపాసిటార్లు బిగించకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడగలరు. విద్యుత్ కి సంబంధించి ఎటువంటి సమస్యలున్న మా సిబ్బంది కి తెలయచేయగలరని కోరడమైనది.





# రోడ్డు ఇలా అయితే ఎలా!


సూర్య చందుర్తి

చందుర్తి మండలం లోని ఎనుగల్ బండపల్లి ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు పడి అలాగే కంకర తేలి ఇరుగ్రామాల మధ్య అలాగే కొనరావుపేట చందుర్తి మండలాల మరి కొన్ని గ్రామాలకు రాకపోకలు జరిపే వాహనదారులకు ఇబ్బందిగా మారింది.రోడ్డు వెంబడి నడిపే వాహనాల వలన వాహనాలు తొందరగా రిపేర్ కు రావడమే కాకుండా వాహనదారులు గుంతలలో వాహనాలు నడపడం ద్వారా అనేక రకమైన కిళ్లనొప్పుల బారిన పడుతున్నారని. రోడ్డు వెంబడి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా కాలం నుండి ఈ రోడ్డు స్థితి ఇదే విధంగా ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోవడంలేదని నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఇరు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు గాని అధికారులు కానీ పట్టించుకోని రోడ్డును బాగుచేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం రానున్న రబీ ప్యాడి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు సౌకర్యం కల్పించాలని మి పరిధిలోని ఐకెపి కేంద్రాలను సందర్శించి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసిల్దార్లకు ఆదేశించారు.



## పబ్బ జ్యోతిలక్ష్మికి తెలుగు వెలుగు ఉగాది పురస్కారం

సూర్య గన్నేరువరం

తెలుగు వెలుగు సాహితి సంస్థ హుస్నాబాద్ వారిచే తెలుగు సాహిత్యంలో అక్షర సేద్యం చేస్తున్న వారందరికి ఉగాది పండుగ సందర్భంగా కవి సమ్మేళనం హుస్నాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా గన్నేరువరం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీమతి పబ్బ జ్యోతిలక్ష్మి ఎస్‌ఏ తెలుగు రచయిత్రిని శాలువా మేమెంటో సత్కరించడం జరిగింది.

# కారుణ్య నియామకాల పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్

**- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు.**

02 సూర్య రాజన్న సిరిసిల్ల



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 8 మందికి కారుణ్య నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు సోమవారం అందజేశారు. కర్ర సాత్విక, తాటికొండ శ్రీజ, అనగందుల వెంకటేష్, ఆరుట్ల/ మధునాల స్నేహ, ఎస్ వెన్నెల, తీగల మంజులత, మల్లారపు సహజ, పోలాద్రి రక్షితకు నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేసి, అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. వారి విద్యా అర్హతలు, వృత్తి నైపుణ్యం ఆధారంగా నియామకాలు చేశారు. తమకు కొలువులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగాలు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## - ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. సోమవారం నాటి ప్రజావాణిలో మొత్తం 137 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 46, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు 5,



ఉపాధి కల్పన శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్ కు 11, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ ఆఫీస్‌కు నాలుగు చొప్పున, విద్యాశాఖకు 5, ఎంపీడీవో గంభీరావుపేటకు 7, ఎంపీడీవో కోనరావుపేటకు 5, ఎంపీడీవో ఎల్లారెడ్డిపేటకు 1, ఎంపీడీఓ తంగళ్లపల్లికి 2, ఎంపీడీఓ ముస్తాబాద్‌కు 3, ఎంపీడీఓ వేములవాడ రూరల్ కు 1, జిల్లా వైద్యాధికారికి 1, ఎస్సీ కార్పొరేషన్ కు 2, నీటి పారుదల శాఖకు 1, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం 7, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 4, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్‌కు 8, వ్యవసాయ అధికారికి 2, డీబీసీడీఓకు 1, సెస్‌కు 2, డీఆర్డీఓకు 2, సర్వే, ఎక్సైజ్ శాఖ, కో ఆపరేటివ్ శాఖ, ఈవో వేములవాడ ఆలయం, ఈడీఎంకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో పలువురిపై కేసులు నమోదు

**సూర్య చందుర్తి**

భూమి కొనుగోలు విషయంలో జరిగిన వివాదంలో పలువురిపై చందుర్తి పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద చీటింగ్, బెదిరింపులకు సంబంధించి కేసులు నమోదైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పిర్యాదు దారు ఏ.సంధ్యారాణి తెలిపిన ప్రకారం మండలంలోని ఎన్గల్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 396లో తాను 5ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు సిద్ధిపేటకు చెందిన భూ యజమాని యాదమ్మ వద్ద ఒప్పందం కుదుర్చుకొని ఇప్పటికే యాదమ్మకు రూ.50లక్షలు చెల్లించానని, అయితే ఇదే సర్వే నెంబర్‌లోని మరో 5ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు బండపల్లికి చెందిన నారాయణ రావు అనే వ్యక్తి యాదమ్మతో ఒప్పందం కుదుర్చుకున్నడని సంధ్యారాణి తెలిపారు. భూ యజమాని యాదమ్మకు ఇదే సర్వే నెంబర్లో 10 ఎకరాల భూమి ఉండగా 5ఎకరాలు నారాయణరావుకు



మరో 5ఎకరాలు తనకు విక్రయిస్తున్నట్లు ఒప్పంద పత్రం రాసుకున్నామని, కానీ భూ యజమాని యాదమ్మ ఒప్పంద పత్రాన్ని ఉల్లంఘిస్తూ తనకు రిజిస్ట్రేషన్ చేయాల్సిన భూమిని నిబంధనలకు విరుద్ధంగా నారాయణ రావుకు రిజిస్ట్రేషన్ చేసిందని, దీంతో తాను తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఇదేంటని యాదమ్మను అడగ్గా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడమే కాకుండా కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి తనను బెదిరింపులకు గురిచేసిందని, దీంతో ఏమి చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఈనెల 7వ తేదీన చందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు సంధ్యారాణి తెలిపింది. ఇదే విషయంపై ఎస్సై అంజయ్యను వివరణ కోరగా సంధ్యారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూ యజమాని యాదమ్మతో పాటు మరో నలుగురు రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణ రావుల పైన ఈ 318(2),318(3),318(4),322, 296(b), 351(3),352 BNS సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ భూవివాదంలో చాలామంది పెద్దమనుషుల ప్రమేయం ఉన్నట్లు దీనికి తోడు కొంతమంది అధికారులు సైతం బాధితురాలికి వ్యతిరేకంగా వ్యవహరించి ఇన్ని రోజులు విషయం బయటకు రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్లు మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

## ఎండ తీవ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన


**సూర్య రుద్రంగి**



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రం 10వ వార్డులో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రతపై, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదే విధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూదూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడి చిలుక పెంటయ్య కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను ప్రభుత్వం సర్వే చేయించి నష్టపోయిన రైతుకు ఎకరాన 25 వేల రూపాయలు చెల్లించి రైతులని ఆదుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఒకవేళ స్పందించకపోతే రైతులకు అందరం కలిసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి, ఆందోళనలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు పరికల బాపురావు, చందుర్తి మండల రైతు సంఘం అధ్యక్షులు మర్రి రాజు, మూడపల్లి మాజీ సర్పంచ్ అంజిబాబు, రేషన్ రామస్వామి,రవీందర్ రెడ్డి, గసికంటి పర్శరాములు,రాగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలో నేడు గ్రామస్థులు శ్రీ ఆంజనేయ



స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పూజారులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లకృతి నాయక్, గ్రామస్థులు కాశీరాం, భూక్య దర్శ నాయక్, మహిళలు, స్వాములు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం లోని ఆశ వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తారన్న అనుమానంతో పలువురు ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ జిల్లా అధ్యక్షురాలు బాధావేని మంజుల మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వానికి నివేదించేందుకు వెళ్తుంటే అరెస్టులు చేయడం బాధాకరం అని అన్నారు. కరుణ, మాదేవి, జెమున, లక్ష్మి, సరళరాణి, కవిత, అనురాధ తదితరులు ఉన్నారు.

## తాసిల్దార్‌ను సన్మానించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం నూతనంగా తాసిల్దార్ ముక్తార్ పాషాను సోమవారం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య కలిసి శాలువాతో సన్మానించారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**సూర్య చందుర్తి**



చందుర్తి మాజీ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ చందుర్తి క్రికెట్ క్రీడాకారులకు సోమవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అలాగే మర్రి రమేష్ బ్యాట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ "క్రీడల పట్ల యువత ఆసక్తి కల్గి ఉండాలని కేవలం మొబైల్ ఫోన్లో గేమ్స్ ఆడడమే కాకుండా శారీరక దృఢత్వం కోసం ఏదేని ఒక క్రీడలో యువకులు రానించాలని, మత్తు పదార్థాలకు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## శాంతినగర్ బీసీ గ్రామకమిటీ నియామకం...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల శాంతినగర్ బీసీ గ్రామకమిటీని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో సోమవా రం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కంటం రవి, ఉపాధ్యక్షుడిగా కంతం భాస్కర్, సాయిని మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా దాది రవి, కోశాధికారి బావు వేణు, రమేశ్, రాములు, హనుమాన్లు, తిరుపతి, అశోక్, కంతం మైపాల్, తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కావేరి సతీశ్, మండల ప్రధాన కార్యదర్శిగా మల్లేశాన్ని నియమించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశం యాదవ్ మాట్లాడుతూ..బీసీలు నూటికి 60శాతం ఉన్న విద్యా ఉద్యోగ రాజకీయాల్లో తమ వాట తమకు దక్కే వరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

## - మండల వ్యవసాయాధికారి నాగార్జున

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పాఠశాల పిల్లలు ఇష్టపడి చదువుతేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాల్వశ్రీరాంపూర్ మండల వ్యవసాయాధికారి నాగార్జున అన్నారు. సోమవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం)లో 'వారానికో వక్త' కార్యక్రమంలో భాగంగా భోజన విరామ సమయంలో 'పంటలు-రకాలు' అనే అంశంపై మాట్లాడారు. పాఠశాల పిల్లలకు వివిధ అంశాలపై అవగాహన కలిగించేందుకు ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 'వారానికోవక్త' కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం విదితమే. ప్రతి వారం పాఠశాలకు ఒక



ముఖ్య అతిథిని పిలిపించి వివిధ విషయాలపై ప్రసంగాలు ఇప్పిస్తుంటారు. అందులో భాగంగా సోమవారం మండల వ్యవసాయాధికారిని పాఠశాలకు ఆహ్వానించి 'పంటలు-రకాలు' అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించారు. అలాగే సాధారణ, వ్యాపార పంటలు, ఎరువులు, పురుగు మందుల గురించి పిల్లలకు వివరించారు. పిల్లలు చిన్నప్పటి నుంచి అన్ని సబ్జెక్టులను ఇష్టపడుతూ బాగా చదవడం వల్ల ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చని, ఆ దిశగా పిల్లలు ప్రయత్నించాలని నాగార్జున కోరారు.అనంతరం పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థిని పొన్నాల శ్రీనిధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీనిధి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విద్యాబుద్ధులతో వర్ధిల్లాలని ఎఓ నాగార్జున, హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, టీచర్ శ్రీవాణి ఆమెను దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నాగార్జున, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయిని శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులపై ఠాణాలో ఫిర్యాదు

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఉద్దేశపూర్వకంగా దగ్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసు నమోదు చేయాలని సోమవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మెంటం ఉదయ్ రాజ్, కౌటం సతీష్, బండి రాము, నజీముద్దీన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ రాజ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ బ్లాక్-7లో స్తంభాల త్రవ్వకాన్ని పరిశీలించిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) ఆరుగురు సభ్యుల నిపుణుల బృందం ప్రాజెక్టు ప్రణాళిక, రూపక



ల్పనను తప్పు పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే మేడిగడ్డ ప్రణాళిక, రూపకల్పన, నాణ్యత, ఆపరేషన్, నిర్వహణ వంటి సమస్యల కలయిక నష్టానికి దారితీసిందని పేర్కొనడం నిజం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినా దాని వల్ల రాష్ట్రానికి ఎలాంటి అదనపు ప్రయోజనం దక్కలేదని కాగ్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ తెలంగాణ ప్రజలను ఇంకా బీఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గోదావరి నది ఎండిపోవడం, మేడిగడ్డ బ్యారేజ్ పై ఎన్డీఎస్ఏ నివేదిక కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాగ్ నివేదిక ఆధారంగా శాస్త్రీయ పరమైన చర్చకు రాకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బొమ్మను దగ్ధం చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఉదయ్ రాజ్ చెప్పారు.

# క్రిసెంట్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

## - అబ్బుర పరచిన విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పల పల్లె గ్రామ పరిధిలోని క్రిసెంట్ పాఠశాలలో సోమవారం ఘనంగా విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సయ్యద్ వజహ తుల్ల ఆయాజ్,సీఈవో సయ్యద్ తహబిలాల్, ఎండి జమీరుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని భవిష్యత్తులో మీరు సైన్స్ లో ఎన్నో మెలకువలను తెలుసుకొని రీసెర్చ్ చేసి గొప్ప శాస్త్రవేత్తలుగా తయారు కావాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత సమాజంలో సైన్స్ లేనిది సమాజం మనుగడ లేదని కనుక సాంకేతిక







విజ్ఞానం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా 73 ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శిం చారు.ఇందులో దాదాపుగా 150 మంది పాల్గొ న్నారు. వీటిని సందర్శించిన వారు ఎంతో ఆనందాన్ని వెలుబుచ్చారు. విద్యార్థులకు ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి క్రిసెంట్ యాజమాన్యం చేస్తున్న కృషిని తల్లిదండ్రులు అభినందించారు. ఈ రోజు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ముఖ్యంగా అంధులకు ఉపయోగపడే కళ్లద్దాలు, ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టం, లైఫై, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్‌కు కారణమైన కార్బన్డయాక్సైడ్ వాయువును శుద్ధి చేసే పరికరం, వైర్లెస్ విద్యుత్ ప్రహిహింప చేసే టెస్లా కాయిల్, హార్ట్,కిడ్నీ,లంగ్స్ మోడల్స్ లాంటి ఎగ్జిబిట్స్ చూపర్లను అబ్బురపరి చాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నసీర్, వైస్ ప్రిన్సిపల్ జాఫర్,జనరల్ ఇన్చార్జ్ ఫర్జానా, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 10వ తరగతి పరీక్షలకు భారీ బందోబస్తు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సోమవారం ఇంగ్లీష్ పేపర్ పరీక్ష జరిగింది. పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డీ.మాధవి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. 229 మంది విద్యార్థులు పరీక్షకు (100 శాతం) హాజరయ్యారని మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య తెలిపారు. రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రానికి దగ్గరలోని జిరాక్స్ సెంటర్ లను బంద్ చేయించారు.

## రైతులు సహకార సంఘాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి**

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం నందిమేడారం ప్రాథమిక సహకార సంఘంలో సోమవారం సంఘ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువలు సకాలం లో రైతులకు అందించామని రైతులకు అలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా చూశామని ఆయన అన్నారు. రానున్న వరి ధాన్యన్ని ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని సంఘం పరిధిలోని అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రైతులు సంఘం అభివృద్ధికి తొడ్పడాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ సమంతుల రాయమల్లు సిఈవో మల్లా రెడ్డి, డైరెక్టర్లు భారత్ స్వామి,దీటి శ్రీనివాస్,రూపుల నాయక్,రాజయ్య, తిరుపతి రెడ్డిలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలో ఈనెల 26 బుధవారమున శ్రీరాంపూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామిడి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. రైతులు సకాలంలో తమ పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## రేపు కూరగాయల వారసంత వేలం

**సూర్య జూలపల్లి**

జూలపల్లి గ్రామ పంచాయతి ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహించు కూరగాయల వారసంత 2025-26 ఆర్థిక సంవత్సరం కొరకు, వేలము వేయుటకు నిర్ణయించబడినదని రేపు (మార్చి 26రోజున) ఉదయం 10.30గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో వేలం పాట నిర్వహించబడుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. కూరగాయల వారసంత వేలంలో పాల్గొనుటకు రూ.5000/- డిపాజిట్‌గా చెల్లించవలెను. వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయతికి ఎటువంటి పన్నులు బకాయి ఉండ కూడదు. ఆసక్తికలవారు వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## వ్యవసాయ యాంత్రికరణకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**- మంథని వ్యవసాయ సంచాలకులు ఎన్. అంజని**

**సూర్య మంథని**



ఆర్థిక సంవత్సరం 2024-25గాను ఎస్ ఎం ఏ ఎం పథకం కింద వ్యవసాయ యాంత్రికరణకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంథని వ్యవసాయ సంచాలకులు ఎన్. అంజని ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ కింద బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు, సీడ్ కం ఫెర్టిలైజర్, డ్రిల్, పవర్ టిల్లర్, బుష్ కట్టర్,పవర్ వీడర్, రోటవేటర్, కల్టివేటర్‌లు అందుబాటులో ఉన్నాయని, దీనికి సంబంధించి సమీప మండ ల వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## చిన్నారున్ని ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్‌కి ఇటీవల బాబు జన్మించగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణపై ప్రతి పౌరునికి వివరించాలి

**- గ్రామ స్థాయి నుండి జాతీయస్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టాలి**

**- సిడబ్ల్యూసి మెంబర్, ఏఐసీసీ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో సంవత్సరం వరకు గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టాలని సిడబ్ల్యూసి మెంబర్, ఏఐసీసీ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమము, ఒక సంవత్సరం కాలం పాటు ప్రతి గ్రామాన్ని, వార్డు, డివిజన్, మండలంలోని ప్రతి గడపను తడుతూ జరిగే దేశవ్యాప్త పాద యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయం (ఇందిరా గార్డెన్స్‌లో) జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు ఇచ్చిన ఈ జై బాపు జై భీమ్ జై సంవిధ్ఞన్ కార్యక్రమంలో మన తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండాలి.దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ఏఐసీసీ అధ్యక్షులుగా



పదవి చేపట్టి 100 సం.లు పూర్తినయినందువల్ల ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలి. కార్యకర్తలకు అవకాశాలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు రావాలంటే ఈ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ సమావేశానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా స్థాయి ఈ కార్యక్రమానికి సంబంధించి కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల సమన్వయకర్తలుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్, పటేల్ రమేష్ రెడ్డి, ఎన్ గాల వెంకట్రామిరెడ్డి గార్లు, కరీంనగర్ హుజురాబాద్ శాసనసభ, స్థానాలకు పోటీ చేసిన పురుమల్ల శ్రీనివాస్, ఒడితెల ప్రణవ్ బాబు, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నాయకులు ఆరెపల్లి మోహన్, బొమ్మ శ్రీరామ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, శ్రావణ్ నాయక్, కర్రసత్య ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు మునిగంటి అనిల్, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాజా మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, బ్లాక్, మండల, నగర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లాకు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు, జిల్లాకు చెందిన మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ, లీగల్ సెల్, సేవ దళ్‌తో అటు ఇతర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- టి.బి కో ఆర్డినేటర్ అశోక్**

**సూర్య కరీంనగర్ టౌన్**



నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే కార్యక్రమాన్ని ట్రైబల్ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబి జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ హాజరై వరల్డ్ టీబిడేని ఉద్దేశించి మాట్లాడారు. టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని,అనుమానం ఉన్న వారంతా టీబి పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రి లోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగావ్యాపిస్తుందని, అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు.టీబీ వ్యాధి పరీక్షలకు (ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.15 వేల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.500 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, యువశక్తి యూత్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## గుండెపోటుతో రిటైర్డ్ ఉద్యోగి సారంగపాణి మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన కుసుమ సారంగపాణి (68) అనే రిటైర్డ్ ఉద్యోగి గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. మృతుడు సింగరేణి సంఘంలో నాయకుడిగా, శివరామకృష్ణ భజన మండలిలో గాయకుడిగా, వందలాది పాటలు పాడిన వ్యక్తిగా పేరొందాడు. సారంగపాణి మృతి పట్ల హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వాకర్స్ కార్యవర్గం గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కొలిపాక సారయ్య, మునీరుద్దీన్, రవీందర్‌లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సారంగపాణి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకటరాజం, సదానందం, ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్, సుధాకర్, కొన్ని రాజిరెడ్డి, రమేష్, ఇంద్రసేనారెడ్డి, భీమగోని సురేష్, మొగిలి, విద్యానంద్, ఆలేటి రవీందర్, మారేపల్లి శ్రీనివాస్, మహిపాల్, రామగిరి అంకూస్, కొలిపాక శ్రీనివాస్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా దేవి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్‌లోని సిహెచ్‌పి దుర్గాదేవి అమ్మవారి ఆలయ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఓసీపీ-3 సిహెచ్పీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలలో మండల పూజలు, చండీ వాహనం, నవగ్రహ హెూమం, బలి ప్రదానం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, 108 కలశాల కుంభాభిషేకం, మహా ఆశీర్వచనం మెదలైన పూజా కార్యక్రమాలను శాస్త్రోత్రంగా నిర్వహించారు.అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు, ఏరియా ముఖ్య అధికారులు, యూనియన్ నాయకులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఓసీపీ-3 సిహెచ్పీ కేటాయించిన రవాణా లక్ష్యాలను రక్షణతో అధిగమించి ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని అఫిషియేటింగ్ జీఎం ఏం.రాముడు కోరారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, సిహెచ్ పి ఇంచార్జ్ సదానందం,ఎస్ & ఇంచార్జ్ జనార్ధన్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు శంకర్ నాయక్, రాజరత్నం,ఎల్.ప్రకాష్, దశరతం గౌడ్, సాంబశివరావు, ఓసీపీ-3 సిహెచ్పీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న శంకర్ గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం బేగంపేటకు చెందిన బుర్ర శంకర్ గౌడ్‌కు బిట్ బిట్ డాన్స్ అకా డమీ సంస్థ సోమవారం ఉగాది పురస్కారం అందజేసి ఉత్తమ గాయకుడిగా అవార్డు అందజేశారు. గత 30 సంవత్స రాల నుండి కళా రంగంలో పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్ నిర్మూలన, సారా నిషేధం, అక్షర ఉజ్వల, పచ్చదనం పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అనేక సామాజిక గీతాలు పాడుతూ ప్రజ లకు అవగాహన కల్పిస్తున్నటువంటి శంకర్ గౌడ్ ఉగాది పురస్కారం, అవార్డు అందుకోవడం పట్ల ప్రముఖ రాజకీయ నాయకులు అభినందనలు, హర్షం వ్యక్తం చేశారు.

## భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**- డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్) అన్నారు. ఆర్జీ-1 డివిజన్ ఓసీపీ-5 ప్రాజెక్ట్‌లో డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్) పర్యటించి సందర్శించారు.వ్యూ పాయింట్ నుండి వీక్షించి ఉత్పత్తి లక్ష్యసాధనకు మరియు భద్రతపై తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి తగుసలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో జిఎం డి.లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్ఓఎం అనిల్ గబాలె, ఎస్ఓ పొనుగోటి శ్రీనివాస్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## తపంచాతో తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తుల పట్టివేత

**- పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు**

**- విచారణ జరుపుతున్న పోలీసులు**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో తపంచాతో సంచరిస్తున్న ఇరువురు అనుమానాస్పద వ్యక్తులను గ్రామస్తులు సోమవారం పట్టుకొని పోలీసులకు అప్పగించారు.గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన వ్యక్తులుగా అనుమానిస్తున్న వ్యక్తులు ఇరువురు ఇదే మండలం చింతలూర్ గ్రామంలోని కల్లు మండవాలో ఒకరిని తపంచాతో బెదిరించగా బాధితుడి అరుపులతో గ్రామస్తులు పరుగున రాగ,గమనించిన సదరు వ్యక్తులు పరారయ్యారని,కాగ వెంబడించగా. రామాజీపేట గ్రామంలోని ఓ ఇంట్లోకి చొరబడి తలదాచుకోగా,ఆ వ్యక్తులను గ్రామస్తుల సహకారంతో పట్టుకొని చితకబాదారు.వారిని తనిఖీ చేయగా వారి వద్ద తపంచా లభించింది. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ భూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ గుండారం గ్రామంలో శ్రీ లక్ష్మీ భూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శేషం కిష్టయ్య, శేషం సురేష్‌ల వేదమంత్రోత్సవాలతో అభిషేకాలు, హెూమాలను నిర్వహించారు. మహిళలు అమ్మ వార్లకు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పురాతన వరి రకాల సేకరణకర్త యాదగిరి శ్రీనివాస్‌కు జాతీయ పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామా నికి చెందిన పురాతన వరి రకాల సేకరణకర్త, సంరక్షకుడు యాదగిరి శ్రీనివాస్(ఏఈఓ) రైతుసేవ విభాగం లో అవార్డుకు ఎంపిక కాగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యనారాయణ చేతుల మీదగా హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాలు-2025 కార్యక్రమంలో స్వర్ణ నంది అవార్డును అందుకోవడం జరిగింది. వరి విత్తనాలపై విభిన్న పరిశోధన చేస్తూ, పూర్వ కాల విత్తనాలను సేకరిస్తూ వాటిని వివిధ ప్రయోగాత్మక పద్ధతిలో పెంచుతూ జాతి సంపదను కాపాడుతున్న యాదగిరి శ్రీనివాస్ కృషి అభినందనీయం.అవార్డు తీసుకొని స్వగ్రామానికి విచ్చేసిన యాదగిరి శ్రీనివాస్‌ను మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే, కొత్త మార్పులకు నాంది పలుకుతున్న శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు, జాతీయస్థాయిలో కలవచర్ల గ్రామాన్ని పేరు తీసుకెళ్లినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రమేష్,ప్రసాద్,సిలివేరి అభి పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతల అరెస్టు..

## - సుమారు లక్షరూపల విలువగల, రెండు కిలోల రెండు గ్రాముల గంజాయి స్వాధీనం

## - ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల లో విక్రయిస్తున్న ఇద్దరు..

## - కోరుట్లలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాములు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.మెట్ పల్లి డీఎస్పీ రాములు వివరాల ప్రకారం... మెట్ పల్లి పట్టణానికి చెందిన గోల్గొండ హారీష్,బొల్లంపల్లి అభిషేక్ అనే ఇద్దరు యువకులు ఒరిస్సా రాష్ట్రంలోని ప్రాంతంలో దీపక్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తుండ వారు. గతంలో కూడా వీరిపై కేసులు ఉన్నాయి. మేడిపల్లి మండలం కట్లకుంట ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఇద్దరు వెళుతుండగా మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజు పట్టుకున్నారు, .వారిని తనిఖీ చెయ్యగా వారి వద్ద గంజాయి దొరికింది.ఇద్దరిని కోరుట్లలో అరెస్టు చేసి వారివద్దనుండి లక్షరూపాలు విలువ చేసే రెండు కిలోల రెండు వందల గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఒరిస్సా నుండి తీసుకువచ్చిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ ల్లో పెట్టి విక్రయిస్తున్నారని డీఎస్పీ రాములు తెలిపారు.కోరుట్ల,మెట్ పల్లి,జగిత్యాల పట్టణాల్లో గంజాయి విక్రయించెవారని విషయం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారని తెలిపారు. నేటి యువత గంజాయి సేవించి చెడు మార్గంలో పోతుందని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలని పిల్లల తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండి పిల్లల చదువుతోపాటు వారు అనుసరిస్తున్న విధానాల గురించి ఎప్పుడు తెలుసుకోవాలని ఆయన



అన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన కోరుట్ల సీఐ సురేష్, మేడిపల్లి ఎస్సై శ్యాం రాజ్,ఇతర సిబ్బందికి అవార్డులు అందజేశారు.ఆయన వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు,ఎస్సై శ్రీకాంత్,మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజు, ఇతర కానిస్టేబుళ్లు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, ఎన్నో



వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వస్తున్న వారి దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. సంబంధిత అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులతో పాటు పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 169 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలి

## -జిల్లాలో పటిష్టంగా కార్యాచరణ అమలు -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో క్షయ (టీ.బీ.) నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ప్రపంచ టీ.బీ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టీబీ నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి



ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. టీబీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. టీబీ పేషెంట్ల పేషెంట్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం, మందులు ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. టీబీ రహిత గ్రామాలుగా శివంగాలపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగతా వైద్యులు, సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాన్‌స్టర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు వివేకానంద విద్యార్థుల ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు కాన్‌స్టర్ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 22 వ తేదీన జరిగిన క్యాంపస్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించి తదుపరి నిర్వహించిన మౌఖిక పరీక్షలో ప్రతిభను చాటి డేటా సెంటర్ సేల్స్ అసోసియేట్ ఉద్యోగాన్ని సంపాదించారన్నారు.ఈ సంధర్భంగా ఎంపికైన ఎస్. లావణ్య, జి. గాయత్రి, సిహెచ్.బిందు, అబ్దుల్ హాధి, ఆర్యన్ కళ్యాణ్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి.హెచ్. శ్రీనివాస్, టిపిఓ మహమ్మద్ అబ్దుల్ సలీం, ఏసిఓ బి. సంపత్ కుమార్, ఏ.ఓ.బి.శ్రావణ్ కుమార్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.






# కలెక్టరేట్లో చలివేంద్రం ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈచలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పనుల కోసం, ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించేందుకు కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఉద్యోగుల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణికి 32 ధరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 32 ధరఖాస్తులు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు. దరఖాస్తులకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ ఏఈ మరో ఇద్దరు ఉద్యోగులపై కేసు నమోదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణ మున్సిపల్ ఏఈ అనిల్ తో పాటు సిబ్బంది నక్క భూంరాజ్, జాకీలపై సోమవారం కేసు నమోదు చేసినట్టు పట్టణ సిఐ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల పట్టణ పరిధిలో మున్సిపల్ అధికారులు 2023 లో టియుఎఫ్ఐడిసి నిధులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా వీరు ముగ్గురు పాత బస్ స్టాండ్, లడ్డు ఖాజా, బాలాజీ థియేటర్, తహసీల్ చౌరస్తా, న్యూ బస్ స్టాండ్, తీన్ ఖని, మంచినీళ్ల భావి చౌరస్థాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ఫైబర్ కేబుల్లను కట్ చేసి సుమారు రూ 60,000 నష్టం కలిగించారన్నారు. దీంతో పట్టణ పరిధిలో సిసి కెమెరాలు పని చేయడం లేదన్నారు. ఈ విషయమై విచారణ జరుపగా మేమే కేబుల్లను కత్తిరించామని ఈ ముగ్గురు తెలిపారని, ఈ క్రమంలో వీరిపై కేసు నమోదు చేసినట్టు సీఐ వివరించారు.

# సూర్య ప్రతినిధికి బెదిరింపులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సూర్య దినపత్రికలో సోమవారం ప్రచురితమైన “కాపాడమంటే కడతేర్చుతున్నారు” అనే కథనానికి బాధ్యులైన వారు సూర్య ప్రతినిధిపై బెదిరింపులకు పాల్పడ్డారు. సాయంత్రం ఓ మహిళతో సుమారు 50 ఫోన్లు చేపించి దుర్భాషలాడుతూ మానసిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ విషయమై సూర్య ప్రతినిధి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా దినపత్రికలలో వచ్చే కథనాలతో తీరు మార్చుకోవాల్సిన సంబంధిత వ్యక్తులు పాత్రికేయులపై బెదిరింపులకు పాల్పడటం జిల్లాలో చర్చానీయంశంగా మారింది.

# జగిత్యాలలో ఆశాల ముందస్తు అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తమ డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణలోని ఆశ వర్కర్ల ఆరోగ్య కమిషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వగా జగిత్యాల జిల్లాలోని ఆశాలు, సీఐటీయు జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన ను జగిత్యాల టౌన్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి ముందస్తు అరెస్ట్ చేసి సోమవారం మధ్యాహ్నం వదిలిపెట్టారు. హైదరాబాద్ లోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయంలో నిరసన చేయడానికి వెళ్లకుండా ఆశా వర్కర్లను పోలీసులు ఎక్కడిక్కడ అడ్డుకు న్నారని ఈ పద్ధతి సరికాదని సిఐటియు జగిత్యాల జిల్లా కో- కన్వీనర్ ఇందూరి సులోచన, ఆశా కార్యకర్తలు వసంత, సంధ్య,



మంజుల, జలజ, లక్ష్మీ, మమత, విజయ, స్వరూప లు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం తక్కువ వేతనాన్ని ఇస్తుందని, దీంతో తమకు వేతనాన్ని కనీసం రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అలాగే, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినందుకు ఆర్థిక భరోసా కింద రూ.50 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నామని తెలిపారు.ఇక మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబాలకు రూ.50 వేల సహాయం, విధుల్లో ఉండగా మరణించిన వారి కుటుం బాలకు మట్టి ఖర్చుల కోసం రూ.50 అందించాలని పేర్కొంటున్నామని వివరించారు. ఉద్యోగ భద్రతతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలంటూ ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడితే ప్రభుత్వం అడ్డుకోవడం సమంజసం కాదని సులోచన పేర్కొన్నారు.

## తెలుగు వెలుగు ఉగాది పురస్కారం అందుకున్న ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్య

**సూర్య కొడిమ్యాల**

తెలుగు వెలుగు ఉగాది పురస్కారాన్ని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజ మల్లయ్య అందుకున్నారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లోని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల భవన్లో నిర్వహించిన శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కారాలు -2025 వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారికి తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ శాఖ ఉగాది పురస్కారా లను అందించగా విద్యా సామాజిక సేవా రంగం లో ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్య ఈ



పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు వెలుగు ఉగాది పురస్కారాన్ని హాస్య కిరీటి,సినీ నటులు ఆర్.ఎస్ నంద, సీతామహాలక్ష్మిలు రాజమల్లయ్య ను శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్యను మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, ప్రధానోపాధ్యా యురాలు ఏ. విజయేంద్ర,ఎస్టీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీ రామ్ నాయక్, ఎస్ఎంసి కమిటీ,ఉపాధ్యాయ బృందం ఆయనను అభినందించారు.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పాడిశె ట్టి విష్ణువర్ధన్ లకు రాజమలయ్య ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పిడి రాజమల్లయ్య మాట్లాడుతూ విద్యా సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను తనకు ఈ అవార్డు లభించినట్లు ఆయన చెప్పారు.

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం

**-ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరమని, గైర్హాజరు కాకుండా, బాధ్యతగా విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్



మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 4గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం.కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధ్య సంఘం నాయకుడు కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 25 పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

**-ఎంఈఓ ఎనగందుల కొమురయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వంచే సరఫరా చేయబడిన వంట పాత్రలు సోమవారం అన్ని పాఠశాలలకు రత్నాపూర్ ఎం.ఈ.ఓ కార్యాలయం నుండి పంపిణీ చేశారు. 25 ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ చేశామని ఎం.ఈ.ఓ ఎనగందుల. కొమురయ్య తెలిపారు. వంట పాత్రలు ఆయా పాఠశాలలో ప్రధానపాధ్యాయుల పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.



## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని మైతపూర్,ఆలూరు,వడ్డే లింగాపూర్ గ్రామాలలో పలువురి కుటుంబా లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామ ర్శించారు.మైతా పూర్ గ్రామంలో సర్పంచ్ కుటుంబం తో పాటు ఇటీవల అనారోగ్యంతో మరణించిన మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు,అలాగే ఆలూరు గ్రామంలో అనారోగ్యంతో ఉన్న అది రెడ్డి ని,ప్రమాదవశాత్తు గాయపడిన మల్లారెడ్డిని వారి నివాసాలలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.వడ్డే లింగాపూర్ గ్రామంలో జలపతి తల్లి ఇటీవల హైదరాబాద్ లో చికిత్స పొంది లింగాపూర్ రావడంతో వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.వీరి వెంట నాయకులు గోపి రాజారెడ్డి,తలారి రాజేష్, మెక్కొంద రాంరెడ్డి,అజారుద్దీన్,సోమ వెంకటేష్,రవి,ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## అరుపులు కేకల మధ్య గ్రామ సభ

**సూర్య, పాలకుర్తి.**

మండలంలోని జయారంలో సోమవారం జరిగిన గ్రామసభ అరుపులు కేకల మధ్య అద్యంతం సాగింది. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్రషర్ అనుమతి కొరకు అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గ్రామస్తులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. క్రషర్ ఏర్పాటు పట్ల కొంతమంది అభ్యంతరం చెప్పగా మరికొంతమంది అనుకూలత వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే పేరెనికగన్న ఓ ప్రైవేట్ సంస్థ క్రషర్ ఏర్పాటుకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నది. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ ఎంపీడీవో రమణాచారి కార్యదర్శి సాయి చరణ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో మాజీ ఎంపీపీ గంగాధర రమేష్ మేడిపల్లి సింగిల్ విండో చైర్మన్ మామిడాల ప్రభాకర్ తో పాటు పలువురు గ్రామస్తులు హాజరయ్యారు. తీవ్ర వాదోపవాదాల అనంతరం క్రషర్ ఏర్పాటుకుగ్రామసభ ఆమోదం తెలిపింది. కాగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్రషర్ యాజమాన్యం గ్రామంలో నిర్మించగలబెట్టిన రామాలయం నిర్మాణానికి సహకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది.



## కాలని వాసుల మంచినీటి కోసం బోర్ మోటార్ ఏర్పాటు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని ఎస్.సి కాలని లో మంచినీటి సరఫరా కోసం నూతన బోర్ మోటార్ ను మండల,గ్రామ అధికారులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎండ కాలానికి ముందే నీటి కొరత ఏర్పడిందని,కాలనీ కి సంబందించిన బోరు మోటర్ గత 25 రోజుల క్రితం కాలిపోయిందని, దానివల్లన కాలనీలోని కుటుంబాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నామని ఆదివారం మహిళలు నిరసన తెలపగా,విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధికారిని సుష్మ వెంటనే స్పందించి,సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవదాస్ తో కలిసి కాలనిని సందర్శించి,సమస్య పరిష్కారం కోసం వెంటనే నూతన బోర్ మోటార్ ను అమర్చి కాలని వాసులకు మంచి నీటి కష్టాలు తీర్చారు.



## రోడ్డు ప్రమాదంలో గీతా కార్మికుడికి గాయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బొబ్బిలి రాజయ్య గౌడ్ వృత్తిరీత్యా తాటి చెట్లు ఎక్కేందుకు వెళుతుండగా శ్రీరాంపూర్ పందిళ్ల ప్రధాన రహదారిపై వెనుక నుండి కారు ఢీకొనడంతో రాజయ్య గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు రాజయ్యను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కరీంనగర్ తరలించారు.



## లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. సోమవారం జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్ ) ఫారం బి లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి

**సూర్య మంథని**



మంథని మండలంలోని కన్నాల ప్రాంతంలో డి 83 కెనాల్ లో పూడిక తీయుటతో పాటు పంటకు నీరు అందించాలని కిసాన్ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఈ సందర్భంగా హైదరాబాదు లోని అసెంబ్లీ ప్రాంగణంలో సురేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబును కలసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాబోయే ఖరీఫ్ లో కల్తీ విత్తనాలు లేకుండా నాణ్యమైన సీడ్ విత్తనాలతో పాటు, మేలు రకమైన ధాన్యం దిగుబడి ఇచ్చే విత్తనాలను అందించాలని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు

## ఘనంగా మల్లన్న పట్నాలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో ఘనంగా మల్లన్న పట్నాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నిర్వాహకులు భోజన కార్యక్రమాలు చేపట్టారు.



# తనుగులలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, జమ్మికుంట రూరల్**

2010 - 11 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సుమారు 15 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వారా కలుసుకొని ఒకరికొకరు ఆలింగలనం చేసుకొని ఆత్మీయత పంచుకొని ఆనందంగా గడిపారు. ఇన్ని రోజులు ఎక్కడ ఉన్నారో తెలియదు... ఊరుకోకరు ఉద్యోగరీత్యా, కుటుంబ బాంధవ్యాల రీత్యా, బాధ్యతతో సతమతమయ్యే మిత్రులంతా 15 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు, ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. స్నేహమేరా జీవితం.... స్నేహమేరా శాశ్వతం... అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో.... డ్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినది



తల్లిదండ్రులైతే.... తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి తలపై మొట్టికాయలు వేసి విద్యాబుద్ధులు నేర్పిన సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి జీవితానికి అర్థం చెప్పిన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు, పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రౌతు సంపత్ కుమార్, ఆకినపెల్లి వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, తిరుపతి, సమ్మయ్య, మారేపల్లి విజయ కుమారి, భాగ్యలక్ష్మి, రమాదేవి, పూర్వ విద్యార్థులు జక్కె స్పందన, చెట్టి అనూష, భూపతి స్వాతి, రావుల దివ్య, పుప్పాల మధుకర్, మాట్ల లవీశ్వర్, ప్రశాంత్, రాకేష్, సురేష్, సాగర్, ప్రవీణ్, హరీష్, లింగమూర్తి, సృజన, మౌనిక తేజశ్రీ, సునీత, శిరీష, రమాదేవి, మాలతి, మురళి, దేవేందర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 647 లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 647 సర్వేనెంబర్ లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని 633 సర్వే నెంబర్లతో దొంగ పట్టా చేయడం జరిగిందని దానిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకుడు అమ్మ వెంకటేష్ యాదవ్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ..647 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల భూమి ఏ విధంగా తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేశారో వివరిస్తూ అలాగే 647 సర్వే నెంబర్ లో దాదాపు నాలుగు ఎకరాల భూమి దొంగ రిజిస్ట్రేషన్ చేయడం స్థలం ఒక చోట ఉండగా సర్వేనెంబర్ మరొక చోట ఉన్నటువంటి పత్రాలను కలెక్టరు కి సమర్పించి దీనిపైన వివరణ కోరడం జరిగిందని తెలిపారు తక్షణమే సంబంధిత అధికారులను విచారణ కు ఆదేశించి ప్రభుత్వ భూములను కాపాడి అవసరమైతే ఆ స్థలాన్ని గూడు లేని పేద ప్రజలకు కేటాయించేలా చూడాలి అని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అమ్మ వెంకటేష్ యాదవ్ తెలిపారు.




## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం
### - కోనేటి నాగమణి ఐద్వా జిల్లా కార్యదర్శి

**సూర్య కరీంనగర్ టౌన్**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రా భవన్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో నేను సైతం అంటూ చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అని, ఉరి కంబాన్ని సైతం చిరునవ్వుతోనే ఆహ్వానించిన మహోన్నతమైన వ్యక్తులు భగత్ సింగ్, సుక్ దేవ్ రాజుగూర్ లా స్ఫూర్తితో పోరాటం ఉదృతం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం మహిళల కోసం అనేక రూపాల్లో పోరాటం చేసినటువంటి వ్యక్తి భగత్ సింగ్ వారి స్ఫూర్తితో ఐద్వా పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం10 వ డివిజన్ కమిటీ 17 మందితో వేయడం జరిగింది.అధ్యక్షురాలుగా ఎం నాగమణి,ప్రధాన కార్యదర్శిగా యు లక్ష్మి , ఉపాధ్యక్షురాలుగా జి రజిని,ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మి సహాయ కార్యదర్శిగా జి శారద సహాయ కార్యదర్శిగా బి సుగుణ కమిటీ సభ్యులుగా బి తిరుమల జి భూలక్ష్మి పి వనిత ఏం స్వర్ణ యు శైలజ ఎం శారద ఎం కీర్తన కే కనకలక్ష్మి ఎం గీత బి రమణమ్మ కే సుజన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యావ అన్నపూర్ణ లక్ష్మి సువర్ణ మనము వీణ సంపూర్ణ తదితరులుపాల్గొన్నారు.

## అన్న ప్రాసనలో పాల్గొన్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న - సదానందం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు - స్వప్న దంపతుల కుమార్తె అభిజ్ఞారాం అన్న ప్రాసన కార్యక్రమం సోమవారం అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట సీతా రామచంద్ర స్వాముల వారి దేవస్థానంలో జరగగా ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం హాజరై అంబాల రాజు - స్వప్న దంపతుల కూతురు అభిజ్ఞ రామ్, కుమారుడు అభిమన్యు రామ్ లను ఆశీర్వదించారు. అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి ఆశీంర్వాదం వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, నాంపల్లి రవీందర్, రామంచ స్వామి, సట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. వావిలాల గ్రామ%శీ%లోని పుర వీధులలో టిబి అంతం - మన అందరి పంతం. టిబి రహీత సమాజాన్ని నిర్మిద్దాం. టిబికి - పరీక్షలు ఉచితం టిబి కి మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టిబి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. ఎవరికైనా రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పై అవగహన కల్పించారు. వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి, టిబి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దు గేరోజ్, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమ కుమారి, స్టాఫ్ నర్స్ సాయి కుమార్, ఏఎన్ఎం రమ, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, ఆశా కార్యకర్తలు సుమలత, రమ, మణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య మాక్లూర్**

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం మండలంలోని బొంకన్ పల్లి గ్రామానికీ చెందిన శారద అనే మహిళ ఇంటికి తాళం వేసి కాళేశ్వరం వెళ్ళగా ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగలగొట్టి ఉండటంతో మహిళ బియ్యం సంచిలో దాచి ఉంచిన 5 తులాల బంగారాన్ని గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడగా బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జి ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## లింగంపేట్ పెద్దవాగు ప్రాంతంలో ఎలుగు బంటు సంచారం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ పెద్దవాగు ప్రాంతంలోని గంగమ్మ ఏరియాలో సోమవారం ఎలుగుబంటు సంచారం చేస్తుందని గ్రామస్తులు తెలిపారు.వ్యవసాయ పొలాల నిమిత్తం అటుగా వెళ్లే రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.యువకులు,గొర్ల కాపరులు, పశువుల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించడం జరిగిందని వైద్య అధికారి హిమబిందు తెలిపారు.ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు సిబ్బందికి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించామన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి తగ్గుతో బాధపడుతున్న,సాయంత్రం కూడా జ్వరం ఉన్న అధిక బరువు తగ్గుతున్న నీరసంగా ఉండే లక్షణాలు ఉండేవారు. ఆరోగ్య కేంద్రంలో ఉదయం పూట తెమడ సేకరించి పరీక్షలు చేయించు కోవాలి అన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్సలు నిర్వహిస్తూ మందులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ వ్యాధి గురించి నిర్లక్ష్యం చేసినచో ప్రాణాలకు ముప్పు కాకుండా ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది హరిత బేగం,చంద్రకళ,యాదగిరి,ప్రదీప్, సుభాష్,సునీత, పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీపై రేషన్ డీలర్లకు అవగాహన

**సూర్య గన్నేరువరం**



ప్రభుత్వం ఉగాది పండుగ నుండి రేషన్ కార్డు దారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పై సోమవారం మండల కేంద్రములోని తహశీల్దార్ నరేందర్ సూచన మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల రేషన్ డీలర్లకు డిప్యూటీ తహశీల్దార్ నరసింహాచారి, ఆరైలు రజనీకాంత్ రెడ్డి, రఘు లు డీలర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఉగాది నుండి పంపిణీ చేయాలని నిర్ణయించింది కాబట్టి అన్ని రేషన్ షాపులకు సరఫరా చేస్తున్నదని, గత నెల నిల్వ బియ్యం షాపుల్లో ఉంటే పంపిణీ చేయవద్దని, సన్న బియ్యం మాత్రమే కార్డుదారులకు పంపిణీ చేయాలని , సమయపాలన పాటించాలని, రేషన్ షాపుల్లో పరిశుభ్రత పాటించాలని రేషన్ డీలర్లకు సూచించారు.ఆయా గ్రామాల రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని , సన్న బియ్యం పంపిణీ క్రమంలో రేషన్ కార్డు దారులు డీలర్లకు సహకరించి, అందరూ సన్న బియ్యం తీసుకుని పోవాలని రేవెన్యూ అధికారులు రేషన్ కార్డు దారులను కోరారు. రేషన్ డీలర్లు బోడ ప్రతాప్ రెడ్డి, సంపత్, రమేష్, శంకరయ్య, తదితర డీలర్లు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

**సూర్య చందుర్తి**

జగిత్యాల జిల్లా భీమారం మండలం మోత్కరాపేట గ్రామానికి చెందిన వ్యక్తులు చందుర్తి మోత్కరావుపేట అటవీ ప్రాంతంలో భీముని లొద్దిలో టేకుకల్పను ట్రాక్టర్లో లోడ్ చేసుకొని మోత్కూరావు పేట్ వైపు తరలిస్తుండగా అటువైపు వెళ్లిన ఫారెస్ట్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న కలప టాక్టర్ను పట్టుకొని సీజ్ చేశారు. ట్రాక్టర్ లో దాదాపు 25 వేల రూపాయల విలువ గలిగిన 49 టేకు దుంగలను పట్టుకున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాఘవేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు బాలకృష్ణ సిబ్బంది శంకర్, సలీం ఉన్నారు.

